## ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

శ్రీకాకుళం,ఆగస్ట్28 : ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉదయం 3:45గంటలకు భూకంపం వచ్చింది. రెండు సెకన్లపాటు కంపించడంతో ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఒక్కసారిగా నిద్రలోనుంచి లేచి వీధుల్లోకి పరుగులు తీశారు. కాసేపు ఏం జరిగిందో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. భారీస్థాయిలో వచ్చి ఉంటే తమ పరిస్థితి ఘోరంగా ఉండేదని స్థానికులు చర్చించు కుంటున్నారు.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 29-08-2024 సంపుటి : 06 సంచిక : 340 పేజీలు : 8 వెల : రూ 3-00


# కేంద్ర కేబినేట్ నిర్ణయాలతో ఎపికి ఊరట




### ఇక రాష్ట్ర అభివృద్ధి పట్టాలకెక్కుతుంది
### అభివృద్ధి దిశగా పరుగెత్తగలమన్న భరోసా
### ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యే ఛాన్స్
### మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): పోలవరం ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్ల నిధులు, రాష్ట్రంలో 2 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఏపీకి సంబంధించిన రెండు అంశాలను కేంద్రం క్లియర్ చేసిందని, కేంద్రం చర్యలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశ కలుగుతోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలు ఒక నమ్మకం, భరోసా ఇస్తున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,127 కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి లోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం కారణంగా పోలవరం ప్రాజెక్ట్‌కు చాలా ఇబ్బందులు వచ్చాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అలాగే ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ పెండింగ్‌లో పడిందని అన్నారు. 'ఇది మనకు గుడ్ డే.. ఇది గుడ్ బిగినింగ్' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నిరాశ, నిస్పృహలతో ఉన్న రాష్ట్రానికి ఇవాళ వచ్చిన సమాచారం ఊరట కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం రూ.12,157 కోట్లు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ సిద్ధంగా ఉందని, 2 ఏళ్లలో ఈ నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు. 'పోలవరం నిర్మాణ పనులను తేదీల వారీగా ప్రస్తావిస్తూ ఈ నిధులు ఇస్తున్నారు. మొత్తం ప్రాజెక్ట్ 2026 లోగా ప్రాజెక్ట్ పూర్తయ్యేలా ఈ నిర్ణయం ఉంది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టుకు అంజయ్య భూమిపూజ చేశారు. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ల వల్ల ప్రాజెక్టు ఆరంభం ఆలస్యం అయింది. మాజీ సీఎం రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు టెండర్లు పిలిచినా ముందుకు సాగలేదు. అప్పుడే రాష్ట్ర విభజన జరిగింది. విభజన సమయంలో జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ఇచ్చారు. 7 మండలాలతో ప్రాజెక్టుకు ఇబ్బందులు ఉంటాయని గుర్తించి కేంద్రానికి చెప్పాము. ఆర్డినెన్స్ ఇచ్చి ఆ మండలాలను ఏపీలో కలిపాకే సీఎంగా అప్పట్లో ప్రమాణం చేశాను' అని చంద్రబాబు ప్రస్తావించారు. కేంద్రం చర్యలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం కలుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇకపోతే వంద రోజుల పనితీరుపై మంత్రులకు ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వనున్నట్టు సీఎం చంద్రబాబు అమాత్యులతో అన్నారు. జనసేన మంత్రుల రిపోర్ట్ పవన్ కల్యాణ్‌కు అందజేస్తామని చెప్పారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు వివాదాస్పదంగా వ్యవహరించడంపై చంద్రబాబు సీరియస్ అయినట్టు తెలిసింది. కొందరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని మండిపడ్డారు. కుటుంబ సభ్యుల ప్రవర్తన మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు.. ఎమ్మెల్యేలదే అని వెల్లడించారు. ఒకరిద్దరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వం చేసే మంచి అంతా పోయి, నేతల తీరే హైలెట్ అవుతోందని సీఎం వ్యాఖ్యానించినట్టు సమాచారం. క్యాబినెట్ భేటీ ముగిశాక అంతర్గతంగా రాజకీయ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. రివర్స్ టెండరింగ్ విధానంపై ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య కీలక చర్చ జరిగింది. రివర్స్ టెండరింగ్ విధానం ప్రవేశపెట్టిందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఇసుక పాలసీ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని చంద్రబాబు అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా నిధులు



### పోలవరం...ఇండస్ట్రియల్ పార్కులకు కేటాయింపులు
### కేబినేట్ నిర్ణయాలతో ఎపి పురోభివృద్ధికి అడుగులు
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ. 12 వేల కోట్లకు ఆమోదం తెలుపడంతో పాటు.. రాష్ట్రంలో 2 ఇండిస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం సిద్ధమైంది. బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12 వేల కోట్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టును గతంలో నిర్మించిన నిర్మాణ సంస్థలకే పనులు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. జగన్ నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పోలవరంపై దృష్టి పెట్టారన్నారు. ఆయన నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమవుతున్నాయని చెప్పారు. ఏపీకి నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ఒక్కటే కాదు.. మరికొన్ని కేటాయింపులు కూడా చేసినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బుధవారం జరిగిన కేబినెట్‌లో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. పారిశ్రామిక కారిడార్లు దేశ వ్యాప్తంగా 12 ఏర్పాటు చేస్తే.. అందులో 2 ఏపీలోనే ఉన్నాయన్నారు. బ్జడెట్‌లో చెప్పిన కొద్దిరోజుల్లోనే వాస్తవ రూపంలోకి తీసుకొచ్చామన్నారు. హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, విశాఖ - చెన్నై కారిడార్‌లో భాగంగా ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఓర్వకల్లులో ఒకటి, కొప్పర్తిలో ఒకటి ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. ఒక్క ఓర్వకల్లు నోడ్‌లో రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. కొప్పర్తి నోడ్ కి రూ. 2,131 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పిన కేంద్ర మంత్రి.. ఇక్కడ రూ. 8 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కలగనుందన్నారు.

# వైసిపికి మరో భారీ షాక్

### టిడిపిలో చేరనున్న మోపిదేవి
### రాజ్యసభకు రాజీనామాకు సైతం సిద్ధం
### చంద్రబాబుతో ఇప్పటికే మంతనాలు
### మోపిదేవి బాటలోనే మరో రాజ్యసభ ఎంపి



అమరావతి,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవి చూసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మొన్నటికి మొన్న ఏలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూర్జహాన్ దంపతులు పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. తాజాగా మోపిదేవి వెంకట రమణ.. తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన బాటలోనే ఆ పార్టీకి చెందిన మరో రాజ్యసభ సభ్యుడు సైతం తన పదవిని అర్థాంతరంగా వదులుకునేందుకు సిద్దమ య్యారని సమాచారం. పారిశ్రావి ఎక వేత్తగా ఉన్న ఆ ఎంపీ సైతం తన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. గత ఆదివారం హైదరాబాద్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణతోపాటు ఆ పారిశ్రామికవేత్త భేటీ అయినట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యులు టీడీపీలో చేరడానికి చంద్రబాబు కేబినెట్‌లోని ఓ మంత్రి కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. వైసిపి అగ్రనాయకత్వంతో సరిపడకనే తాను పార్టీ మారుతున్నట్టు మోపిదేవి వెంకట రమణ స్పష్టం చేశారు. అలాగే పార్టీలో తాజాగా నెలకొన్న పరిణామాలపై ఆయన తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం రాజ్యసభ పదవికి మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేయనున్నారు. అందుకు సంబంధించిన లేఖను ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్‌కు ఆయన స్వయంగా అందజేయనున్నారు. అనంతరం వైసీపీకి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పారిశ్రామికవేత్త అయిన రాజ్యసభ సభ్యుడు సైతం మోపిదేవితోపాటు రాజీనామా లేఖను సభ ఛైర్మన్‌కు అందజేయనున్నారని తెలుస్తుంది. పార్టీలోని కీలక నేతలు అనుకున్నవారంతా ఇలా ఒకొక్కరుగా పార్టీ వీడడం పార్టీతోపాటు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌కు సైతం బిగ్ షాక్ అనే ఓ చర్చ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా సాగుతున్నట్లు తెలుస్తుంది.

# వైసిపికి వరుస షాక్‌లు

### పార్టీని వీడుతున్న మరో నేతల
### మోపిదేవి బాటలో ఎమ్మెల్సీ పోతుల సునీత



అమరావతి,ఆగస్ట్28 ): అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి గత రెండు రోజులుగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నట్లు ప్రకటిస్తున్నారు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో పాటు.. పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఘటన ఇలా ఉండగానే.. మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత సంచలన ప్రకటన చేశారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ అధినేత జగన్‌కు సునీత ఓ లేఖ రాశారు. గతంలో టీడీపీలోంచి వైసీపీలో చేరిన సునీత. . ఇప్పుడు వైసీపీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో వైసీపీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వచ్చే ఆ పార్టీ నేతలు ఇలా వరుసగా పార్టీని వీడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన పోతుల సునీత.. ఏ పార్టీలో చేరబో తున్నారనే అంశం ఆసక్తికరంగా మారింది. గతంలో టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన సునీత.. మళ్లీ సొంత గూటికి వెళ్తారా? లేక వేరే పార్టీలో జాయిన్ అవుతారా? అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే, సునీత అనుచరుల్లో జరుగుతున్న చర్చ ప్రకారం చూసుకుంటే.. ఆమె త్వరలోనే బీజేపీలో చేరుతారని తెలుస్తోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడం, రాష్ట్ర ప్రభుత్వంలోనూ బీజేపీ భాగస్వామ్యం కావడంతో ప్రయోజనం ఉంటుందని ఆమె భావిస్తున్నారని తెలుస్తోంది. ఈ కారణంగా ఆమె బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వంటి వారు బాహాటంగానే తాము పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నామని ప్రకటించారు. ఇలా ఎందరో నేతలు ఎన్నికల తరువాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు.

## శ్రీగిరిలో రేపు స్వర్ణ రథోత్సవం.. ఏర్పాట్లపై ఈవో సమీక్ష

శ్రీశైలం : శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి క్షేత్రంలో ఈ నెల 29న స్వర్ణ రథోత్సవం జరుగనున్నది. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో పెద్దిరాజు ఆలయానికి చెందిన వివిధ విభాగాల అధికారులు, ప్రధాన అర్చకులతో సమీక్ష నిర్వహించారు. స్వర్ణరథోత్సవం, సామూహిక వరలక్ష్మీవ్రతం ఏర్పాట్లు, భద్రా చర్యలతో పాటు వినాయక నవరాత్రి వేడుకల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. 29న ఆరుద్రా నక్షత్రం సందర్భంగా స్వర్ణరథోత్సవం జరుగుతుందని..ఈ మేరకుఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉత్సవంలో కోలాటం, చెక్కభజనలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పీఆర్ఓను ఆదేశించారు. రథానికి పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. పకడ్బందీ భద్రతాచర్యలు చేపట్టాలని చెప్పారు. 30న జరుగనున్న వరలక్ష్మీ వ్రతం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా చెంచు మహిళలు పాల్గొనేందుకు వీల్పించామని చెప్పారు. ఈ మేరకు గిరిజనాభివృద్ధి సంస్థ సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. చెంచులతో పాటు సాధారణ భక్తులను అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. వ్రతంలో పాల్గొన్న వారికి అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు. వ్రతం సమయంలో తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. అలాగే, భద్రతపై ఈవో కీలక సూచనలు చేశారు. నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని.. ఈ క్రమంలో భద్రతా సిబ్బందిఅప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.దేవాదాయ చట్టం మేరకు నిషేధిత వస్తువులు, మత్తుపానియాలు అనుమతించకుండా టోల్‌గేట్ వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ మేరకు పోలీసులు సహకరించాలని సీఐకి విజ్ఞప్తి చేశారు. క్షేత్ర పరిధిలో పొగ తాగడం, మాంసాహారం, మద్యాన్ని నిషేధించామని.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోంటామని బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, రద్దీ క్రమబద్ధీకరణ, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల కౌంటర్ల రద్దీ నియంత్రణకు కీలక సూచనలు చేశారు. వినాయకచవితి పర్వదినం మూడోరోజు నుంచే భక్తులు కృష్ణానదిలో చేసేందుకు వస్తుండడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

# సంపాదకీయం

గురువారం 29-08-2024

## హద్దుమీరుతున్న నేతల వ్యాఖ్యలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. రాజకీయ పార్టీలు సంయమనం కోల్పోతు న్నాయి. రాజకీయపార్టీల విమర్శలు హద్దులు దాటుతున్నాయి. భాష కూడా హద్దు మీరుతోంది. ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాగానే కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. హోంశాఖ నిర్వహిస్తున్న వారే ఇలా మాట్లాడడం సరికాదు. అలాగే ఎపిలో బుద్దా వెంకన్న కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావు, ఇతర బిఆర్ఎస్ నేతలు కూడా విమర్శలు చేసేముందు పరిధి మేరకు మాట్లాడాలి.అధికారం కోల్పోయిన వారు హద్దుమీరరాదు. అలాగే అధికారంలో ఉన్న వారు మరింతగా నాలుకను అదుపులో పెట్టుకోవాలి. ఇది ఇరు రాష్ట్రాల నేతలకు వర్తిస్తుంది. విమర్శలు, ప్రతివిమర్శలు వ్యక్తిగతంగా మారుతున్నాయి. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు సరికాదు. గతంలో రాజకీయమంటే ఏం చేశావో..ఏం చేయబోతున్నామో చెప్పేవారు. కానీ ఇప్పుడు అంతు చూస్తాం అన్న ధోరణిలో హెచ్చరికలు చేస్తున్నారు. బండి సంజయ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు ఉదాహరణ. ఫలితంగా ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయి. పార్టీల మధ్య సిద్ధాంత పరంగా ఉండాల్సిన విభేదాలు వ్యక్తిగత వైషమ్యాలకు దారితీస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను గతంలో గౌరవించేవారు. ఎన్నికల్లో ప్రత్యర్థిని ఓడించి తీరాలన్న కసి ఉండేది కాదు. కానీ వ్యక్తిగత కక్షలు ఉండేవి కావు. రాయలసీమలో ఫ్యాక్షన్ నాయకులకు ఆయా నియోజక వర్గాల్లో పట్టు ఉండేది. ఎన్నికలప్పుడు గెలుపు కోసం ఫ్యాక్షన్ నాయకులు రిగ్గింగ్‌కు పాల్పడేవారు. అయినా అధికార పార్టీకి చెందినవారు పోలీసులను ప్రయోగించేవారు కాదు. సోషల్ మీడియాలో కూడా విమర్శలకు ఓ హద్దు ఉండాలి. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామనే విషయం మరచిపోతున్నాం.ముఖ్యమంత్రిని, మంత్రులను విమర్శించడం సహజం. అయితే అదికూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి. భాషలో అసభ్యత ఉండరాదు. ఒకవేళ హద్దులు మీరితే కేసులు పెట్టవచ్చు. ఇప్పుడు తెలంగాణలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చేయాల్సిన బాధ్యత అధికార, విపక్షాలపై ఉంది. అధికారంలో ఎవరున్నా అభివృద్ధికి ఆటంకం కలగరాదు. అయితే రాజకీయంగా వివిధ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, విమర్శలు సరికాదు. అవి ప్రజల శాంతియుత జీవనానికి భంగం కలిగించరాదు. ప్రతిపక్ష నాయకులు సొంత నియోజకవర్గానికి వెళ్ల కూడదనే ర్యాలీలు తీసినా, ధర్నాలు చేసినా అడ్డుకోవడం గతంలో ఎపిలో చూశాం. ఇప్పుడు అంతా సర్దుకుంది. ప్రజలకు స్వేచ్ఛ లభించింది. పెడ ధోరణులను సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. లేనిపక్షంలో రౌడీలే రాజ్యమేలుతారు. గతంలో ఎపిలో మాజీ ముఖ్యమంత్రి అన్న కనీస బాధ్యత కూడా లేకుండా చంద్రబాబు పర్యటనకు వెళ్లినప్పుడు అధికార పక్షమైన వైసీపీకి చెందినవారు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేయడం చూశాం. రాజకీయాల్లో ఇది పెడ ధోరణిగా చెప్పవచ్చు. రాజకీయ ప్రత్యర్థులు వారి నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా తిరగకుండా అడ్డుకోవడం ఎన్నడూ జరగలేదు. అధికారం ఉంది కదా అని దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదు. తమ దుర్మార్గాలకు పోలీసులను కవచంగా వాడు కోవడం కూడా సరికాదు. అధికారం శాశ్వతం కాదు.గౌరవప్రదమైన వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగగలరా అన్నదా ఆలోచించాలి. రాజకీయాల్లోకి రౌడీయిజం జొప్పిస్తే రౌడీలు, నేరస్తులే పాలకులుగా ఉంటారు. పోలీసులు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇటువంటి సంస్కృతిని అనుమతించడం వల్ల భవిష్యత్తులో వారి కుటుంబాలకు కూడా రక్షణ లేకుండా పోతుంది. పోలీసులు తమ ధర్మాన్ని విస్మరించి అధికార పార్టీ ఏజెంట్లుగా మారిపోవడం సరికాదు. ఇవన్నీ గమనిస్తుంటే సంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోంది. ఈ సందర్భంగా పోలీసుల పాత్రపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోతే ఎవరికి మాత్రం రక్షణ ఉంటుంది? గతంలో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారంటూ కేసీఆర్ ప్రభుత్వం ఆయన పాదయాత్రను అడ్డుకోగా హైకోర్టు అనుమతి ఇచ్చింది. బిజెపి,కాంగ్రెస్ పార్టీలను అడ్డుకునే క్రమంలో కేసీఆర్ దూకుడుగా వ్యవహరించారు. ఇప్పుడు అధికారం పోయింది. అయినా ప్రజల్లో మార్పు వచ్చినా పార్టీల్లో మార్పు రావడం లేదు. కవిత బెయిల్ అన్నది కోర్టు తీసుకున్న నిర్ణయం దానిని విమర్శించడం సరికాదు. న్యాయస్థానాలను గౌరవించాలి. న్యాయస్థానాలను గౌరవించకుంటే..రేపు తమకు అన్యాయం జరిగినప్పుడు బాధపడాల్సి వస్తుంది. పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా హద్దుమీరరాదు. తాము అధికారంలో ఉన్నా..లేకున్నా హుందాగా ఉండాలి. హుందాగా మాట్లాడాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సమష్టి కృషి వల్లే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ వచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. కవితకు బెయిల్ ఇప్పించడంలో విజయం సాధించినందుకు కంగ్రాట్స్ అంటూ కాంగ్రెస్, ఆ పార్టీ న్యాయవా దులను ఎద్దేవా చేశారు. మీ అవిశ్రాంత కృషి చివరికి ఫలించిందని విమర్శిస్తూ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నిజానికి హోంశాఖ సహాయమంత్రిగా లిక్కర్ కేసును ఎందుకు త్వరగా తేల్చలేదో చెప్పాలి. ఇకపోతే బీఆర్ఎస్ నేత బెయిల్‌పై బయటకు వచ్చారని, కాంగ్రెస్ నేత రాజ్యసభలోకి వెళు తున్నారని, కేసీఆర్ అద్భుతమైన రాజకీయ చతురతకు హాట్సాఫ్ అని పేర్కొన్నారు. బెయిల్ కోసం వాదించిన వ్యక్తికి బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వగా, కాంగ్రెస్ పార్టీ ఆ వ్యక్తిని రాజ్యసభకు నామినేట్ చేసిందని అన్నారు. ఈ క్విడ్ ప్రొ కో వ్యవహారంలో భాగస్వాములు అభినందనలు తెలిపారు. విలీనం మాటా, ముచ్చట పూర్తయ్యాయని, ఇక అప్పగింతలే మిగిలాయని ఎద్దేవా చేశారు.

## రేపిస్టులకు మరణశిక్ష.. 10 రోజుల్లో బిల్లు: మమతా బెనర్జీ

కోల్‌కతా: కోల్‌కతాలో వైద్యురాలి అత్యాచారం ఘటన నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఉద్రక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రేపిస్టులకు కఠినమైన శిక్షను విధించాలని సీఎం మమతా బెనరీతెలిపారు. దీని కోసం వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ సమావేశాల్లో బిల్లును పాస్ చేస్తామని, రేపిస్టులకు మరణశిక్ష పడేలా ఆ బిల్లును రూపొందిస్తున్నట్లు దీదీ తెలిపారు. ఆ బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఒకవేళ గవర్నర్ బిల్లును ఆమోదించకుంటే, అప్పుడు తాము రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయనున్నట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. ఇలాంటి బిల్లును గవర్నర్ పాస్ చేయాల్సిందే అని, ఇలాంటి వాటి నుంచి తప్పించుకోలేరని ఆమె చెప్పారు.ట్రైనీ వైద్యురాలి రేప్, మర్డర్ కేసును .. ప్రస్తుతం సీబీఐ విచారిస్తున్నది. అయితే ఆ కేసును సీబీఐ టేకోవర్ చేసుకుని 16 రోజులు అవుతోందని, న్యాయం జరగలేదని మమతా బెనర్జీ ఆరోపించారు. తృణమూల్ పార్టీ స్టూడెంట్ వింగ్ వ్యవస్థాపక వేడుకలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. కేసును చేధించేందుకు అయిదు రోజుల సమయం అడిగానని,కానీ ఆ కేసును సీబీఐకి అప్పగించినట్లు చెప్పారు. న్యాయం కావాలని వాళ్లకు లేదని, కేసును జాప్యం చేయాలని చూస్తున్నారని, ఇప్పటికే 16 రోజులైందని, ఇక న్యాయం ఎక్కడ ఉందని ఆమె అడిగారు.




## రైతులను ధనవంతులను చేస్తోన్న చెర్రీ టమోటా సాగు..

### విదేశాల్లో భలే గిరాకీ.. ఎలా పండించాలంటే

కోల్‌కతా: ప్రతి వంట ఇంట్లో టమాటాలు ఉండాల్సిందే.. టమాటా లేని కూరను తయరు చేయరు కొందరు. అలాంటి టమాటాలలో అనేక రకాలున్నాయి. వాటిల్లో ఒకటి చెర్రీ టమాటా. వీటిని సాగు చేస్తూ ఉత్తరప్రదేశ్‌లోని రైతులు భారీ ఆదాయన్ని పొందుతున్నారు.రాష్ట్రంలోని హర్దోయ్ జిల్లాలో చెర్రీ టమోటాల సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఇందుకు జిల్లా ఉద్యానవన శాఖ రైతులకు సహకరిస్తోంది. చెర్రీ రకం టమాటా యాపిల్ ధరకు విక్రయిస్తున్నారు. దీని సాగు శాస్త్రీయంగా చేస్తే లాభం మరింత పెరుగుతుందని చెబుతున్నారు.కూరగాయల సాగుపై ప్రత్యేక పరిశోధనలు చేస్తున్న మహేంద్ర మాట్లాడుతూ కాలానుగుణంగా రైతులు తమ పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూరగాయల సాగులో చెర్రీ టమాటా సాగు అత్యంత లాభదాయకమని చెప్పారు. ఈ టమోటా చెర్రీ సాగుని డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో టమాటా సాగును చేస్తారు.చెర్రీ టొమాటో తీగ 20 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుందని మహేంద్ర చెప్పారు. ఒక గుత్తుకు దాదాపు 120 టమోటాలు వస్తాయి. ఈ టమాటా తీగ 40 రోజులలో టమాటాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. సరైన సంరక్షణతో పంటను సాగు చేస్తే ఉత్పత్తి 10 నెలల పాటు కొనసాగుతుంది. దుబాయ్, చైనా, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో చెర్రీ తమటాకు విపరీతమైన డిమాండ్ ఉందని చెప్పారు. ఈ తమటాకు బహిరంగ మార్కెట్లలో కిలో సుమారు రూ.400 వరకు ఉంది.జూలై, ఆగస్టు ప్రారంభంలో ఇసుక, లోమీ నేలలో చెర్రీ టమోటాలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖకు చెందిన రైతు ఓపీ మౌర్య తెలిపారు. భూమి జూఊ విలువ 7. టొమాటో తీగ పెరిగిన భూమి కలుపు మొక్కలను రక్షించాలి. అప్పుడు 40 నుండి 60 రోజులలో తీగపై చెర్రీ టమాటాలు గుత్తులు గుత్తులుగా కాయడం మొదలవుతాయి ఆయన చెప్పారు. టమాటాకు బిందు సేద్యం పద్ధతిలో అవసరాన్ని బట్టి నీరుని అందించాలి. ఈ పంట కాలానుగుణంగా చీడపీడలను అరికట్టడంతోపాటు సరైన ఎరువులు, నీరు అందించడం ద్వారా రైతులకు మంచి లాభాలను ఇస్తుంది.తేలికపాటి, వెచ్చని వాతావరణంలో టమోటా సాగు ఉత్తమమని అందువల్ల చెట్టుకు ఎక్కువ సూర్యరశ్మి అవసరమని ఆయన చెప్పారు. లక్నో పక్కనే ఉన్న శాండిలా, గ్రామాలలో దీని సాగు రైతులకు లాభదాయకమైన పంటగా నిరూపించబడింది. లక్నో మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. ఎక్కువ మంది వ్యాపారులు చెర్రీ టమాటా కొనుగోలు చేసి విదేశాలకు విక్రయిస్తున్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాష్ చంద్ర మాట్లాడుతూ చెర్రీ టొమాటో ఇతర టమాటా కంటే చిన్నదని.. 90శాతం నీరు సమృద్ధిగా ఉంటుందని తెలిపారు. ఇందులో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. నలుపు, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నారింజ , ఊదా రంగులలో ఈ టమోటాలో వివిధ రకాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఒరిస్సా మొదలైన రాష్ట్రాల్లో చెర్రీ టమోటాలను పంటను పండించి అద్భుతంగా ఉత్పత్తి చేయవచ్చు.



## పండగకు ముందు పెరగనున్న వంటనూనెల ధరలు..! కేంద్రం నిర్ణయమే కారణం..!



త్వరలోనే పండగల సీజన్ మొదలుకానున్నది. ఈ క్రమంలోనే కేంద్రం కీలక నిర్ణయం తీసుకోబోతునన్నది. ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిపై సుంకం పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా వంటనూనెల ధరలు పెరగనున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యాపారుల ఒత్తిడి నేపథ్యంలో ఈ కేంద్రం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఇంతకు ముందు మధ్యప్రదేశ్ వ్యాపారుల ఒత్తిడితో శనగలపై స్టాక్ పరిమితి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఎడిబుల్ ఆయిల్స్‌పై దిగుమతి సంకాన్ని పెంచాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సూచించింది. దేశీయ నూనె గింజల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను పరిరక్షించడమే దీనికి కారణమని మంత్రిత్వశాఖ పేర్కొంది. సోయాబీన్ ప్రాసెసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సోపా) చైర్మన్ దేవిశ్ ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో ఆయన సమావేశమయ్యారు.దిగుమతి చేసుకునే నూనెలపై సుంకాన్ని పెంచాలని సోపా చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నది. దీంతో రైతులు తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఓఖ) పొందేందుకు వీలు ఉంటుంది. దేశీయ ఆయిల్ పరిశ్రమ నుంచి ఒత్తిడి సైతం తొలగిపోతుందని సోపా పేర్కొంటుంది. ముడి పామాయిల్, సోయాబీన్ ఆయిల్, ముడి సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై 5.5 శాతం దిగుమతి సుంకం వర్తిస్తుంది. ఇందులో సెస్ సైతం ఉంటుంది. అదేవిధంగా రిఫైన్డ్ ఎడిబుల్ ఆయిల్‌పై 13.75 శాతం కస్టమ్స్ డ్యూటీ వర్తిస్తుంది. ఇదిలా ఉండగా మధ్యప్రదేశ్‌లో సోయాబీన్ ధర పడిపోవడంతో సోయాబీన్ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కస్టమ్స్ సుంకాన్ని పెంచనంత వరకు నూనెగింజల ఉత్పత్తిని పెంచేలా రైతులను ప్రోత్సహించడం భావిస్తున్నారు. గతంలో రాష్ట్ర వ్యాపారుల డిమాండ్ వరకు శనగలపై స్టాక్ పరిమితిని తొలగించడం గమనార్హం. మరో వైపు కేంద్ర ప్రభుత్వం రూ.6800కోట్లతో త్వరలోనే జాతీయ నూనెగింజల మిషన్‌ను ప్రకటించనున్నది. అలాంటి పరిస్థితిలో స్థానిక ఉత్పత్తులకు మంచి ధర కోసం ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచే అవకాశాలున్నాయి.

## హిట్లర్ తర్వాత నియంత ఎవరంటే దీదీనే.. : బీజేపీ


కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ అంతటా నిరసన ప్రదర్శనలు, అలజడి కొనసాగుతున్న క్రమంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ లక్ష్యంగా మధ్యప్రదేశ్ మంత్రి కైలాష్ విజయ్‌వర్గీయ విమర్శలు గుప్పించారు. హిట్లర్ తర్వాత ఇవాళ ఎవరైనా నియంత ఉన్నారంటే మమతా బెనర్జీ మాత్రమేనని ఆరోపించారు.బెంగాల్‌లో ఎంతటి అరాచక పరిస్థితులు ఉన్నాయో కోల్‌కతా ఘటన కండ్లకు కట్టిందన్నారు. పోలీసులు, సంఘవిద్రోహశక్తులు, రాజకీయ నేతల మధ్య సంబంధాలను ఈ ఘటన బట్టబయలు చేసిందని అన్నారు. కోల్‌కతా ఘటనలో నిందితుడు పోలీస్ వాహనంలో వెళ్లడం, నిందితుడు స్వయంగా సోషల్ పోలీస్ సభ్యుడు కావడం విస్మయం కలిగిస్తోందని చెప్పారు.పోలీస్ విభాగంలో పనిచేసే వ్యక్తి హత్యాచారాలకు పాల్పడితే ఇక మహిళల భద్రత ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ దుకాణ సముదాయం ప్రారంభోత్సవం...



ఎమ్మిగనూరు ఆగష్టు 28 విభారె న్యూస్..స్థానిక శిల్ప ఎస్టేట్లో ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ దుకాణ సముదాయమును బుధవారము ఉదయము గం.9.30 నుండి గం.10.30 వరకు ప్రారంభోత్సవం గావించినారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, ఆలయ కమిటీ వారిచే దుకాణ సముదాయమును ప్రారంభోత్స వం గావించినారు. అయ్యప్ప భక్తులు, దాతల విరాళాల సహకారంచే దుకాణ సముదాయమును ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులందరూ విరివిగా పాల్గొని పూజా కార్యక్రమమును గావించి అనంతరము ఆలయ కమిటీ వారిచే అయ్యప్ప మాల గురు స్వాములు అందరికీని శాలువాతో సన్మానించడం జరిగినది... అనంతరం అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

## గృహప్రవేశానికి హాజరైన సుబ్బారెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఆగస్టు 28 బుధవారం డోన్ పట్టణంలో కందుకూరు నరసింహయ్య నూతన గృహప్రవేశమునకు హాజరైన రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు


## వధూవరులను ఆశీర్వదించిన సుబ్బారెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఆగస్టు 28 డోన్ పట్టణంలో న్యూ మధు ఫంక్షన్ నందు చిన్నమల్కాపురం గ్రామ టిడిపి నాయకులు రామాంజనేయులు కుమారుని వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

## కోట్లను ఆహ్వానించిన సుబ్బారెడ్డి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- డోన్ పట్టణంలో న్యూ రంగా ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి అన్న కుమారుడు మన్నే హరీష్ కుమార్ రెడ్డి వివాహమునకు హాజరై నూతన కోట్ల రాఘవేంద్ర రెడ్డిని సుబ్బారెడ్డి మరియు గౌతమ్ రెడ్డిలు ఆహ్వానించారు అనంతరం కోట్ల రాఘవేంద్ర రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు



# వలంటీర్ల భవిష్యత్తు ఏంటో...

ఒంగోలు, ఆగస్టు 28, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు దాటి పోయింది. అయితే ఇప్పటి వరకూ వాలంటీర్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. వారిని కొనసాగిస్తారా? లేదా? అన్న దానిపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. వాలంటీర్ల వ్యవస్థను అసలు ఉంచాలా? వద్దా? అన్న దానిపై అధికార పార్టీలో పెద్దయెత్తున చర్చ సాగుతుంది. వాలంటీర్ల వల్ల ఏం ఉపయోగం అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు వారి వేతనాన్ని ఐదు వేల రూపాయల నుంచి పది వేల రూపాయలకు పెంచుతానని కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛనును వాలంటీర్ల ద్వారానే పంచుతారని భావించారు. కానీ జులై, ఆగస్టు నెల పింఛనును సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితోనే ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఉదయం తెల్లవారు జాము నుంచే గత ప్రభుత్వం మాదిరిగానే ఏ మాత్రం తేడా లేకుండా పంపిణీ జరిగింది. పింఛన్ల పంపిణీ ప్రక్రియ కేవలం రెండు రోజుల్లోనే పూర్తి చేశారు. దీంతో వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపుపై అధికారా పార్టీలో తర్జన భర్జన జరుగుతుంది. గత ప్రభుత్వం ప్రతి యాభై ఇళ్లకు ఒక వాలంటీర్లను నియమించింది. వారికి ఐదువేల జీతం నెలకు గౌరవంగా ఇచ్చింది. అయితే అందరూ వైసీపీ సానుభూతి పరులనే నియమించారన్న విమర్శలున్నాయి. ఎన్నికల సమయంలో వాలంటీర్లు ఉపయోగపడతారనుకుంటే వారిని ఎన్నికల కమిషన్ ఎన్నిల విధులకు దూరంగా ఉండాలని ఆదేశించింది. అయితే ఈ సందర్భంగా వైసీపీకి కొందరు అనుకూలురైన వాలంటీర్లు రాజీనామా చేశారు. అయితే రాజీనామా చేయని వాలంటీర్లు కూడా ఉన్నారు. వారంతా తమను కొనసాగించాలని పట్టుబడుతున్నారు. ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను కంటిన్యూ చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలను కలసి వినతి పత్రాలు ఇస్తున్నారు. అయితే నెలకు పదివేలు ఇవ్వాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదన్న వాదన అధికార పార్టీలో ఉంది. కానీ మంత్రులు మాత్రం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని చెబుతున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడో నెల కూడా వస్తుంది. సెప్టెంబరు నెల పింఛను కూడా సచివాలయ సిబ్బంది చేతనే పంపిణీ చేసే ఏర్పాట్లు చేసుకుంటుండటంతో ఇక వాలంటీర్ల వ్యవస్థపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.

# టీడీపీ గూటికి ఎంవీవీ...?

విశాఖపట్టణం, ఆగస్టు 28, అధికారం ఇచ్చే కిక్కే వేరు. పవర్ కోల్పోతే అదో తెలియని లోటు. అందుకే ఏ పార్టీ అయినా ఎప్పుడూ తమదే అధికారం కావాలని కోరుకుంటుంది. లీడర్లు కూడా పవర్‌లో ఉన్న పార్టీలోనే ఉండాలని అనుకుంటారు. ఇప్పుడు ఏపీలో వైసీపీకి చెందిన చాలా మంది.. గల్లీ లీడర్ నుంచి ఢిల్లీ లీడర్ వరకు అందరూ కండువా మార్చేందుకు సిద్ధం అవుతున్నారు. అందులో భాగంగానే విశాఖ మాజీ ఎంపీ తీరు ఆసక్తికరంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ సీనియర్ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి మీదే విమర్శలు చేశారు. అధిష్టానానికి కంప్లైంట్ కూడా చేశారు. ఇప్పుడు ఏకంగా వైసీపీ తీరునే తప్పుబడుతూ కూటమికి దగ్గరయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు ఎంవీవీ సత్యనారాయణ. అధికార బలంతో.. విశాఖ మాజీ ఎంపీ ఓ.ఎ సత్యనారాయణ గత ఐదేళ్లు వ్యవహరించిన తీరే వేరు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ.. గత ఐదేళ్ల ఆడిందే పాడిందే పాట అన్నట్లుగా నడిపించారు. ఇప్పుడు సార్ పరిస్థితి వైకుంఠపాళీ ఆటలో పాము మింగేసినట్లు అయిపోయింది. విశాఖలో ప్రముఖ రియల్టర్‌గా 30 ఏళ్లపాటు నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం చుట్టూ నీలినీడలు కమ్ముకున్నాయి. ఎప్పుడేం జరుగుతుందో.. ఏ శాఖ ఏ యాక్షన్ తీసుకుంటుందోనన్న ఆందోళనతో అలర్ట్ అయ్యారు ఎంవీవీ సత్యనారాయణ. పవర్‌లో ఉన్నప్పుడే ఎంపీ విజయసాయి రెడ్డి మీద విమర్శలు చేసి హాట్ టాపిక్‌గా మారారు. ఇప్పుడేమో వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆటవిక రాజ్యం నడవడం వల్లే ఓడిపోయామంటూ నీతులు చెప్తున్నారు. విశాఖలో పార్టీ ఓడడానికి తాను కూడా కారణమన్న విషయాన్ని మర్చి.. పార్టీ మీద నెపం నెడుతున్నారు. అంతేకాదు గతంలో గీతం యూనివర్సిటీ కట్టడాలను కూల్చడం తప్పనేది ఆ మాజీ ఎంపీ వాదన. అక్రమాలకు, భూదందాలకు కేరాఫ్‌గా పేరున్న ఎంవీవీ నీతులు చెప్పడం వెనక కథ వేరే ఉందన్న చర్చ జరుగుతోంది. వైసీపీ హయాంలో అధికారం అండతో విలువైన ప్రభుత్వ భూములను? వివాదాల్లో ఉన్న ప్రైవేటు స్థలాలను దక్కించుకుని రియల్ వెంచర్లు, భారీ టౌన్‌షిప్పులు నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇలా ఒక్క విశాఖ నగరంలో దాదాపు 20 ప్రాజెక్టులను స్టార్ట్ చేశారు ఎంవీవీ. అయితే తన ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి మాజీ ఎంపీపై పలు వివాదాలు, ఆరోపణలు ఉన్నాయి. ఐతే గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వమే ఉండటంతో ఆయనను ఎవరూ టచ్ చేయలేకపోయారు. ఎంపీగా ఎంవీవీ చెప్పిందే శాసనం అన్నట్లుగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వ్యవహరించడంతో ఆయన ప్రాజెక్టులు చకచకా ముందుకు సాగిపోయాయి. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టులన్నీ చిక్కుల్లో పడ్డాయి. అందుకే ఆయన కూటమి వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. అంతేకాదు పసుపు కండువా కప్పుకునేందుకు తెరవెనక ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ద్వారా టీడీపీ గూటికి చేరేందుకు ట్రై చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. అయితే విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఎంవీవీ సత్యనారాయణ రాకను వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో కొందరు టీడీపీ సీనియర్లతో కూడా ఎంవీవీ సత్యనారాయణ లాబీయింగ్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# ఐదవ రోజు కొనసాగిన వాటర్ వర్క్స్ ఉద్యోగుల సమ్మె

శింగనమల –శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సత్యసాయి వాటర్ సప్లై పంప్ హౌస్ నందు నల్ల బ్యాడ్జీలతో కళ్ళకు గంతులు కట్టుకొని ఐదవ రోజు సత్య సాయి కార్మికుల సమ్మె చేపట్టారు. ఆరు నెలల నుండి వేతనాలు లేక కుటుంబ పోషణ రోజురోజుకు భారం అవుతుందని వెంటనే అధికారులు స్పందించి మాకు వేతనాలు మంజూరు చేయాలని కోరారు. బోర్డు మెంబర్లు మరియు అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ రోజు సమ్మె లో నల్ల బ్యాడ్జ్ లతో కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన తెలుపుతూ 6 నెలల వేతనము రాక ఇబ్బంది పడుచున్నామని, 600 గ్రామలకు మంచినీటి సరఫరా ఆగిపోయిన బోర్డు అధికారులకు ఏ మాత్రం బాధ్యత లేదు, సమస్య పరికరికంచే దిశగా చూడలేదని తెలిపారు. గతం లో మన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడుకి సత్య సత్యసాయి సమస్య చూస్తామని చెప్పరాన్నారు. అయితే ఇంత వరకు ఏమీ తెల్సలేదన్నారు...

# దూరం... దూరం

## ముఖం చాటేస్తున్న నేతలు

విజయవాడ, ఆగస్టు 28,అధికారంలో ఉన్నప్పుడు అందరూ బెల్లం చుట్టూ ఈగల్లా చేరతారు. పదవుల కోసం పైరవీలు చేస్తారు. పదవుల్లో కూర్చుని ఎంజాయ్ చేస్తారు. అయితే అదే అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం ఆ నేత చుట్టూ ఎవరూ ఉండరు. కేసుల భయం కావచ్చు. అనవసర జేబు ఖర్చు ఎందుకని భావించవచ్చు. లేదంటే ఎన్నికల సమయానికి తిరిగి యాక్టివ్ కావచ్చని తలంపుతో చాలా మంది దూరంగా ఉంటారు. ఇది ఏ పార్టీకో కాదు... అన్ని పార్టీల్లో జరిగేదే. ఐదేళ్ల పాటు తిరిగి ఓడిపోయిన పార్టీ నేత వెంట తిరిగే సాహసం ఎవరూ చేయరు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా అలాగే తయారయింది.. జగన్ కు దగ్గరగా ఇప్పుడు ఒకరిద్దరు నేతలు మాత్రమే కనిపిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డితో పాటు మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి మాత్రమే జగన్ కు అందుబాటులో ఉంటున్నారట. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో ఇప్పుడు మళ్లీ వీరే ఎక్కువగా కనిపిస్తున్నారు. అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు పదవులు వెలగబెట్టిన వారంతా ముఖం చాటేస్తున్నారు. వారు ఎక్కువగా హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే మకాం పెట్టారు. విజయవాడ రమ్మని పిలిచినా రావడం లేదు. ఇక ఎవరి సొంతపనులు వారు చక్కబెట్టుకునే ప్రయత్నంలో ఉన్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ప్రభుత్వ పదవులు అనుభవించిన జీవీడీ కృష్ణమోహన్ తో పాటు మరికొందరు ఇప్పుడు హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అయితే దీనికి కారణం జగన్ ఎక్కువగా బెంగళూరులో ఉంటున్నందున తమకు పనిలేదని పైకి చెబుతున్నప్పటికీ జగన్ పర్యటనల్లో కూడా నేతలు ఎవరూ కనిపించకపోవడం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. అధికారంలో జగన్ కు అతి దగ్గరగా ఉన్న నేతలు నేడు దూరమవ్వడానికి మరొక కారణం కూడా ఉందంటున్నారు. విజయవాడలో ఉండటం వల్ల ఖర్చుతో కూడుకున్న పని అని, దీంతో పాటు కేసులు తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటాయోనని భయపడి మౌనంగా ఉంటున్నారు. ముఖ్యంగా రాయలసీమకు చెందిన నేతలు ఎక్కువ మంది పార్టీకి దూరంగా ఉంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టర్లు పొంది నాలుగు రూపాయలు సంపాదించుకున్న వారు కూడా ఇప్పుడు జగన్ కు కనిపించకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఇప్పుడు వీరందరి జాబితాను జగన్ టీం రూపొందించే పనిలో ఉందని అంటున్నారు. అవసరమైనప్పుడు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన నేతలను భవిష్యత్ లో దగ్గరకు రానివ్వకూడదని జగన్ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. తన వెంట ఈ ఐదేళ్ల పాటు ఉన్న వారికే భవిష్యత్ ఉంటుందని తన వద్దకు వచ్చిన కొందరు నేతలలో జగన్ అన్నట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది.

# ఏలూరు వైసీపీ ఖాళీ


ఏలూరు, ఆగస్టు 28 వైసీపీకి మరో బిగ్ షాక్ తగలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ప్రభావంతో.. ఆ పార్టీకి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా.. ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న టీడీపీ కూటమి.. ఇప్పుడు మున్సిపల్, కార్పొరేషన్లను కైవసం చేసుకునేందుకు వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికే విశాఖ, విజయవాడ కార్పొరేషన్లలో వైసీపీ నుంచి టీడీపీ, జనసేనలోకి కార్పొరేటర్లు జంప్ అయ్యారు. అలాగే హిందూపురం, మాచర్లతో పాటు ఇతర మున్సిపాలిటీల్లో వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరుతున్నారు. అందులో భాగంగానే ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ టీడీపీకి తీర్థం పుచ్చుకున్నారు. మేయర్ దంపతులతోపాటు పలువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. మేయర్, కార్పొరేటర్ల చేరికతో ఏలూరు నగరపాలిక సంస్థపై టీడీపీ పట్టు సాధించనుంది. వైసీపీకి ఏలూరు నగరపాలకసంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ ఇప్పటికే రాజీనామా చేశారు. మాజీమంత్రి ఆళ్ల నాని ఇప్పటికే వైసీపీకి దూరమయ్యారు. పార్టీ సభ్యత్వానికి, జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. పార్టీ ఆఫీసును కూడా ఖాళీ చేయించిన ఆయన.. జనసేన తలుపు తడుతున్నారు. సంస్థ మేయర్ కూడా వైసీపీ వీడేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వాస్తవానికి మేయర్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్ఎంఆర్ పెదబాబుకి ఓ ప్రత్యేకత ఉంది. మేయర్ నూర్జహాన్, పెదబాబుల రాజకీయ జీవితం టీడీపీతోనే మొదలైంది. 2013లో టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ బడేటి బుజ్జి సమక్షంలో వీరు టీడీపీలోకి వచ్చారు. నగర పాలక సంస్థ ఎన్నికల సమయంలో నూర్జహాన్‌ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. 2014లో ఈ ఎన్నికల్లో నూర్జహాన్ విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకున్నారు. ఐదేళ్ల పాటు మేయర్‌గా పనిచేసిన తరువాత జరిగిన పరిణామాల్లో.. 2019 ఎన్నికల సమయంలో వీరిద్దరూ వైసీపీలోకి వెళ్లారు. దీంతో మరోసారి మేయర్ పదవి వరించింది.

# అజ్ఞాతంలోకి భూమన ఫ్యామిలీ

తిరుపతి, ఆగస్టు 28, భూమన కరుణాకరరెడ్డి.. వైసీపీ సీనియర్ నేత. మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి అత్యంత ఆప్తుడైన ఆయన తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని సీనియర్ లీడర్. కాంగ్రెస్‌తో పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డికి కూడా ఎంతో సన్నిహితంగా మెలిగారు. అలా అప్పట్లో 2004-2006 వరకు తుడా చైర్మన్‌గా పనిచేశారు. 2006-2008 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలా వైఎస్ కుటుంబంతోనే తన పొలిటికల్ కెరీర్ కొనసాగిస్తూ వచ్చారు. జగన్ కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన తరువాత ఆయన బాట పట్టిన భూమన వైసిపి లో కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికలలో రెండోసారి తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచి.. రెండోసారి టీటీడీ చైర్మన్ పదవి నిర్వహించారు. ఇలా వైఎస్ కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో వరుసగా పదవులు అనుభవించిన భూమన.. గత ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా తన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డిని తిరుపతి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే ఎన్నికల్లో కుమారుడు ఓటమి తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం తిరుపతి వైసీపీ శ్రేణులకు అంతుపట్టకుండా తయారైంది. భూమన గతంలోనే ఎన్నికలలో పోటీకి దూరంగా ఉంటానని.. రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని చెప్పుకొచ్చారు. అయితే ఎన్నికల్లో తన వారసుడితో పాటు వైసీపీ ఘోర ఓటమి తర్వాత మీడియా ముందుకి రాకపోవడంతో పాటు.. తిరుపతి ప్రజలకు కూడా కనిపించడం మానేశారు. దానికి కారణం ఏంటనే చర్చ జిల్లా పొలిటికల్ సర్కిల్లో జరుగుతోంది. ఓటమి తరువాత పార్టీ కీలక నేతలంతా వెళ్లి జగన్‌ని కలుస్తున్నా.. భూమన మాత్రం తాడేపల్లి వైపు తొంగి చూడలేదు. తండ్రితో పాటు తనయుడు అభినయ్‌రెడ్డి సైతం తిరుపతి వైసీపీ కార్యకలాపాల్లో కనిపించడం లేదు. అయితే భూమన కుటుంబం అంతలా సైలెంట్ అవ్వడానికి కారణంప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలే అంటున్నారు. వైసీపీ కీలక నేతలైన మాజీ మంత్రులు జోగి రమేష్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, కొడాలి నాని, వంశీ వంటి వారు అవినీతి ఆరోపణలు, దౌర్జన్యాల కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఇక జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అగ్రిగోల్డ్ కేసులో జైలు పాలయ్యారు. అలా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోనే భూమన కరుణాకర్‌రెడ్డి జాగ్రత్తపడుతూ మౌనంగా ఉన్నారన్న చర్చ నడుస్తోంది. భూమన కుటుంబం మీద కూడా కూటమి నేతలు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు చేశారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా జరిగిన మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి టీడీఆర్ బాండ్లలో దాదాపు 4 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఇప్పటికే సీఐడీ పోలీసులకు ఫిర్యాదు అందాయి. అందులో భూమన కుమారుడు అభినయ్‌రెడ్డి హస్తం ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇక భుమన సైతం టీటీడీ చైర్మన్ గా వ్యవహరించిన సమయంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని.. అవసరం లేకుండా భారీ ఎత్తున నూతన భవనాలు ఏర్పాటు పేరుతో కోట్లాది రూపాయల టీటీడీ సొమ్మును దుర్వినియోగం చేశారని.. దానిపైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఆఖరికి టీటీడీ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాల వ్యవహారంలోనూ పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని.. మాజీమంత్రి రోజాతో కలసి భూమన అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేస్తున్నారు. అలా తనతో పాటు కొడుక్కి కూడా అవినీతి ఉచ్చు బిగుసుకుంటుండటం.. పార్టీలోని సీనియర్ నేతలు అందరూ వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్న నేపద్యంలో తన దందాలకు ఆధారాలు దొరక్కుండా చేసుకునే పనిలో బిజీ అయి.. సైలెంట్‌గా పని కానిస్తున్నారంట. అందుకే మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ తగలబడిపోయిన ఘటనకు సంబంధించి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు వస్తున్నా.. పెద్దిరెడ్డి కోటరీ నేతల పై కేసులు నమోదు అవుతున్నా భూమన మాత్రం స్పందించడం లేదంటున్నారు. ఇక భూమన రాజకీయ శిష్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం రకరకాల ఇబ్బందులను ప్రస్తుతం ఎదుర్కొంటున్నారు. చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినానిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఇప్పటికే 41 నోటీసు అందుకొని విచారణకు హాజరవుతున్నారు. రోజా సైతం ఆడదాం ఆంధ్రా కుంభకోణంలో విచారణ ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలో సీనియర్ లీడర్‌గా ముందుకొచ్చి పార్టీని నడిపించాల్సిన భూమన నాకెందుకులే అన్నట్లుగా వ్యవహరించడంపై వైసీపీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో వైసీపీ కార్పొరేటర్లు చాలామంది పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. తిరుపతి మేయర్ పదవి కూడా వైసీపీ చేజారే పరిస్థితి ఉందంటున్నారు. తిరుపతి కార్పొరేటర్లలో అత్యధికులు భూమన అనుచరులే.. అయినా కూడా మాజీ ఎమ్మెల్యే ఇప్పటివరకు కనీసం కార్పొరేటర్లను పిలిచి మాట్లాడే ప్రయత్నం చేయడం లేదు. పోతే పోతారు ఉంటే ఉంటారు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అసలు తిరుపతి నగరంతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీలో ఏం జరుగుతుందో కూడా ఆయన పట్టించుకోవడం లేదని సమాచారం. తిరుపతి వైసీపీ కార్పొరేటర్లు కూడా భూమన కరుణాకరరెడ్డి, అభినయ్‌రెడ్డిలకు పెద్ద షాక్ ఇచ్చారు. టీడీఆర్ బాండ్ల స్కాం అంతా ఆ తండ్రి కొడుకులే చేశారని.. ఏకంగా కౌన్సిల్ సమావేశంలో కమిషనర్‌కు ఫిర్యాదు చేస సంచలనం సృష్టించారు. ఆ స్కామ్‌లో తమ తప్పేం లేదని అంతా వారిద్దరి నేతృత్వంలోనే మొత్తం జరిగిందని.. వారు తమన పట్టించుకోవడం లేదని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమన అక్రమాలపై విచారణ జరిపించాలని పలువురు కార్పొరేటర్లు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఓవైపు కూటమి నేతలు, మరో వైపు సొంత పార్టీ కార్పొరేటర్లే ఫిర్యాదులు చేస్తూ, విచారణలకు డిమా చేస్తుండటంతో.. భూమన కేసుల భయం పట్టుకుని ఇల్లు చక్కపెట్టుకునే పనిలో పడ్డారంటున్నారు. ఆ క్రమంలో టెంపుల్ సిటీ వైసీపీ కేడర్ భూమనపై తవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. అధికారంలో ఉన్నన్నాళ్ళు పదవులు అనుభవించి.. తమ పరిస్థితి క్లిష్టంగా ఉన్న సమయంలో కనీసం పిలిచి కూడా మాట్లాడటం లేదని భూమనపై జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది

# జగన్ మౌనం.. దేనికి సమాధానం

విజయవాడ, ఆగస్టు 28 ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటాయి. ఒకరు ఎత్తు వేస్తే.. మరొకరు పైఎత్తు వేస్తూ రాజకీయం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీకి చెందిన నేతలపై ఎప్పుడు ఓ కన్నేసి ఉంచుతారు. అందుకే లీడర్లు చాలా జాగ్రత్తగా ఉంటారు. కానీ.. కొందరు వైసీపీ లీడర్లు మాత్రం ఎన్నికల్లో ఓడిపోయినా మారడం లేదు. దీంతో ఆ పార్టీకి, పార్టీ అధినేతకు తీవ్ర నష్టం జరుగుతోంది. అయితే.. ఇలాంటి నేతలపై జగన్ ఏం చర్యలు తీసుకుంటున్నారు అని కేడర్ ప్రశ్నిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా వైసీపీ ఓడిపోయింది. దీంతో జగన్ కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్నా.. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై బయటకు వచ్చి స్పందించారు. దీంతో కేడర్ కాస్త యాక్టివ్ అయ్యింది. సరిగ్గా ఈ సమయంలోనే.. రాజకీయ ప్రత్యర్థులకు ఇద్దరు వైసీపీ నేతలు ఆయుధాలు ఇచ్చారు. వారిలో ఒకరు దువ్వాడ శ్రీనివాస్ కాగా..



మరొకరు ఎమ్మెల్సీ అనంతబాబు. వీరి వ్యవహారం ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం దాదాపు 15 రోజులుగా ఏపీ రాజకీయాల్లో నానుతోంది. ఆయన భార్య వాణి 10 రోజుల పాటు ఆందోళన చేసింది. దివ్వెల మాధురి అనే మహిళ కారణంగా దువ్వాడ శ్రీనివాస్ వారికి దూరంగా ఉంటున్నారని ఆరోపించింది. ఈ వ్యవహారం రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై స్పందించిన జగన్.. దువ్వాడను టెక్కలి నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పటికే రాజకీయంగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎమ్మెల్సీ అనంతబాబుపై గతంలోనే హత్యా ఆరోపణలు ఉన్నాయి. ఆయన జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంట్లో అనంతబాబు అభ్యంతరకరంగా వ్యవహరించారు. ఆ వీడియో నిజమా.. ఎడిట్ చేసిందా అనే విషయం పక్కనబెడితే.. రాజకీయంగా వైసీపీకి, జగన్‌కు నష్టం చేసింది. అనంతబాబు బయటకు వచ్చి వివరణ ఇచ్చేలోగా ప్రత్యర్థి రాజకీయ పార్టీ దాన్ని ఆయుధంగా వాడుకొని జగన్‌ను ఇరకాటంలోకి నెట్టింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీ నేతలపై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అవంతి శ్రీనివాస్, అంబటి రాంబాబు ఆడియోలు అని చెప్పే వాయిస్ రికార్డింగ్‌లు రాజకీయ రచ్చకు కారణమయ్యాయి. అవి అసెంబ్లీలో మాటల యుద్ధానికి దారితీశాయి. ఆ తర్వాత హిందూపూర్ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారం రచ్చ రచ్చ అయ్యింది.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ఉధృతి

## డ్యామ్ రెండు గేట్లు పది అడుగుల మేర ఎత్తివేత

కర్నూలు,శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు కొనసాగుతోంది. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల,సుంకేసుల నుండి 2,55,215 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. దీనితో జలాశయం నీటిమట్టం నీటి సామర్థ్యం పూర్తిస్థాయికి చేరుకోవడంతో ఈ సంవత్సరంలో రెండవసారి జలాశయం 2 రేడియల్ క్రస్టు గేట్లు 10 అడుగులు మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్ కు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. అయితే జలాశయానికి ఇన్ ఫ్లోగా 2,13,624 క్యూసెక్కులు రాగా జలాశయం రెండు రేడియల్ క్రస్టు గేట్లు నుండి అలానే కుడి,ఎడమ జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువ నాగార్జునసాగర్ కి జలాశయం నుండి మొత్తం ఔట్ ఫ్లోగా 1,22,876 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం పూర్తి స్థాయిలో 885 అడుగులు చేరింది. మరోపక్క జలాశయం నీటి నిల్వ కూడా 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తి స్థాయిలో 215.8070 టీఎంసీలుగా చేరింది. జలాశయం వరద ఉధృతి ఇలాగే పెరిగితే మధ్యాహ్నం లేదా సాయంత్రానికి మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉన్నట్లుగా అధికారుల ద్వారా సమాచారం తెలుస్తుంది..

# ఏటీఎంలో సూట్ కేసు కలకలం


ఏలూరు,ఏలూరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎటిఎం వద్ద సూట్ కేసు కలకలం రేపింది. ఏటీఎంలో సూట్ కేసు ఉండడాన్ని గుర్తించి బాంబు ఉందని భయంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో బాంబు స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. సూట్ కేసుతో ఎలాంటి ప్రమాదం లేదని స్క్వాడ్ గుర్తించింది. దాంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. .

# సెప్టెంబర్ 15వ తేదీ నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయండి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



విభారే న్యూస్కర్నూలు, ప్రతినిధి.ఆగస్టు 28:- సెప్టెంబర్ 15వ తేదీ న నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గణేష్ ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. కెసి కెనాల్ లో నీటి ప్రవాహం అవసరానికి మించి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం నిమజ్జనానికి తగినట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి 8 క్రేన్ లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి క్రేన్ కి ఇద్దరు డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉ ండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..క్రేన్ లకు ఫిట్నెస్ ఉందా లేదా చెక్ చేసి సర్టిఫై చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు..నిమజ్జన మార్గంలో కిందకు వేలాడిఉ న్న కరెంట్ తీగలు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఘాట్ ల వద్ద జనరేటర్లను కూడా ఏర్పాటు చేయాలని, అనాథరైజ్డ్ కనెక్షన్లు లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.. 6 ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్ లు, బోట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉ న్నందున ఎక్కువ సంఖ్యలో గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్ లను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. నిమజ్జనం అయిపోయే వరకు గజ ఈతగాళ్లు ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. లైఫ్ జాకెట్, ఫైర్ వెహికల్స్, లైఫ్ బాయ్స్, రెస్క్యూ టీమ్ లను కూడా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ని అదేశించారు. అలాగే చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్న తరుణంలో శానిటేషన్ కి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నగరంలో పని చేయనటువంటి సిసి కెమెరాలు రీప్లేస్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నన్నూరు సబ్ స్టేషన్ కి సంబంధించిన క్రేన్ ను మెయిన్ ఘాట్ లో ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. కర్నూలు రూరల్ తహసిల్దార్, కల్లూరు తహసిల్దార్ లు కూడా ఒక ఒక క్రేన్ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ఘాట్ కి లైజన్ అధికారులను నియమించుకుని నిమజ్జనం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయా శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కర్నూలు డి.ఎస్.పి బాబూ ప్రసాద్ మాట్లాడుతూ రాంభొట్ల దేవాలయం నుండి వచ్చే దారిలో వేలాడి ఉన్న కేబుల్ వైర్ లు సరి చేయాలని అధికారులను కోరారు..ప్రతి విగ్రహానికి అనుమతి తీసుకోవాలని, వాటికి సీరియల్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, తద్వారా విగ్రహాలు క్రమ పద్ధతిలో వెళ్లేందుకు వీలుగా ఉంటుందన్నారు. విగ్రహాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిమజ్జనం పూర్తయిన వాహనాలు మరల తిరిగి అదే దారిలో వెళ్లకుండా కిసాన్ ఘాట్ రోడ్డు మీదుగా ఆనంద్ థియేటర్ రోడ్డు మీదికి ట్రాక్టర్లు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ క్లియరెన్స్ కి అవకాశం ఉంటుందన్నారు. హైవే నుండి రింగ్ రోడ్డు రావడంతో వాహనాలు టౌన్ లోకి రాకుండా ట్రాఫిక్ తగ్గిందని, అదే విధంగా నన్నూర్ నుండి గార్గేయపురం వరకు సిద్ధంగా ఉన్న రింగ్ రోడ్డు ను కూడా నిమజ్జనం ఒక్కరోజు ఉపయోగించే అవకాశాన్ని పరిశీలించాలని, తద్వారా శ్రీశైలం, ఆత్మకూరు నుండి రానున్న వాహనాలను టౌన్ లో నుండి రానివ్వకుండా గార్గేయపురం వద్ద ట్రాఫిక్ డైవర్షన్ చేసిన యెడల ట్రాఫిక్ క్లియరెన్స్ అవుతుందని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, ఈ అంశాన్ని పరిశీలిస్తామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు .గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వపరంగా తీసుకోవలసిన పలు అంశాలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు, కర్నూల్ ఆర్డిఓ శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, ఆదోని ఆర్డీవో విశ్వనాధ్, గణేష్ ఉత్సవం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, కర్నూలు నగర అధ్యక్షులు డా.మోక్షేశ్వర్, జిల్లా సహకార్యదర్శి రంగస్వామి, సుధాకర్, సిటీ జనరల్ సెక్రెటరీ జనార్ధన్, కోడుమూరు గణేష్ కార్యదర్శి నటరాజ్, నగర సహ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## యువత తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు :- వేల్పులగోపాల్




విభారే.. ఆగస్టు 28. కర్నూల్ ప్రతినిధికర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ బిజెపి నాయకులు వేల్పులగోపాల్ మాట్లాడుతూ మహారాష్ట్ర లో యస్సి వర్గీకరణ కోసం రైలు పట్టాలపై బలదానం చేసుకున్న మాంగ్ (మాదిగ) పోరాట యోధుడు అవినాష్ మాంగ్ సమాజం యొక్క సామజిక న్యాయం కోసం బలి అయిన నీ ఆత్మశాంతి కలిగేలా యస్సి వర్గీకరణ కోసం ఇక్కడ మాలలు అక్కడ మహర్ లు వర్గీకరణ అట్టడుగు వర్గాలకు మన భారత ప్రధాని శ్రీనరేంద్రమోడి న్యాయం చేస్తారు పీస్వా యుద్ధంలో బ్రిటిష్ వారిపై పోరాడి మాంగ్ (మాదిగలు) లు బ్రిటిష్ బంధువులు న మహర్ ల చేతిలో మన భారతదేశం కోసం చనిపోయారు ఇప్పుడు అదే వర్గం యస్సి వర్గీకరణ అనే సామజిక న్యాయంను అడ్డుకుంటుంది ఈఅన్యాయం ఎక్కువ రోజులు సాగదు నీఆశయం మేము సాధిస్తాం తమ్ముడు నీ ఆత్మ బలిదానం వృధా కాదు నీ ఆఖరి ఉత్తరంలో ప్రతి అక్షరం మాకు ఓ ఆయుధం ఆ క్రాంతి వీర్ లావూజీ సాల్వ్ సాక్షి గా చెపుతున్నాం మన భారత ప్రధాని శ్రీనరేంద్రమోడి న్యాయం చేస్తారు వర్గీకరణ సాధిస్తాం నిర్లక్ష్యపు హక్కు కోసం రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన రాజ్యాంగ కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ను రాసి తన అమూల్యమైన జీవితాన్ని అర్పించారు మీ త్యాగం వృధా కాదు కమిషన్ ఏర్పాటు పోరాటం కేవలం హక్కు మాత్రమే గనుక యువత ఇలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోకుండా సమన్వయం పాటించగలరని కోరుతున్నామన్నారు.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి



విభారే న్యూస్. ఆగస్టు 28 కర్నూల్ ప్రతినిధి కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కార్యవర్గ సమావేశం మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి గారు మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని ఆమె ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులను కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, ఆమె కమిటీ సభ్యులకు తెలిపారు. మహిళ తన ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక కార్యవర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షురాలు పాలెం రాధ, రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ,హుస్సేన్ బీ, కటికె భాను,దస్తగిరమ్మ, ఖాసింబీ, షేకున్ బి ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఆఫీస్ తనిఖీ చేసిన డిఐజి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఆగస్టు 28 కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా లు డోన్ డిఎస్పి కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. గంజాయి, మట్కా, పేకాట, అక్రమ మద్యం వంటి అసాంఘిక కార్యకలాల పాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## విద్యుత్ అమరవీరు లకు ఘన నివాళులు.. సిపిఎం




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఆగస్టు 28 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ చార్జిలను విపరీతంగా పెంచడంతో వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో అప్పటి రాజధాని హైదరాబాద్ బషీర్ బాగ్ లో శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే అప్పటి ప్రభుత్వం ఉద్యమ కారులపై పోలీస్ కాల్పులు జరిపించడం జరిగిందని, అ పోలీస్ కాల్పుల్లో మరణించిన అమరవీరులకు ఈరోజు స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి కోయలకొండ నాగరాజు, సిఐటియు పట్టణ అధ్యక్షులు శివరాం, సిఐటియు మండల కార్యదర్శి చిన్న రహిమాన్ లు ఘనంగా నివాళులు అర్పించారు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గతంలో విద్యుత్ చార్జిల తగ్గించాలని ఉద్యమం చేస్తే కాల్పులు జరపడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు,గత ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించడం కరెక్ట్ కాదని, గత ప్రభుత్వం రైతులకు వ్యతరేఖంగా పాలన చేయడం వలననే ప్రజలు ఎన్నికల్లో బుద్దిచెప్పడం జరిగిందని వారు తెలిపారు,ప్రస్తుతం ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగిస్తే అడ్డుకున్న రైతులపై కేసులు నమోదు చేయించడం ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు,రాష్ట్రంఓ మోటార్లకు మీటర్లు బిగిస్తున్న ప్రాంతాల్లో రైతులపై పెట్టిన కేసులను కొట్టివేసి, మీటర్లు బిగించరాదని, ప్రభుత్వం బలవంతంగా బిగించాలని ప్రయత్నం చేస్తే మరో బషీర్ బాగ్ ఉద్యమం చేయాల్సిన సమయం వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఎన్నికల్లో ప్రజలు టిడిపి కూటమిని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక, సూపర్ సిక్స్ పథకాలను చూస్తే భయమేస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డురంగా ఉందని వారు అన్నారు,స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం తెచ్చిన కేంద్ర విశ్వావిద్యాలయం, గవర్నమెంట్ హాస్పిటల్, మహాత్మ జ్యోతి బాపు రావు పూలే బిసి గురుకులం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకులం, వెంగలాంపల్లె చెరువు, అబ్బీరెడ్డి పల్లె చెరువు, హంద్రీ నివా, తదితర పెండింగ్ పనులను పూర్తి చేయించాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ఉడుముల పాడు మధు, సుధాకర్, శివరాం, రత్నం, తదితరులు పాల్గొన్నారు

## మానా శ్రీలక్ష్మి, రాఘవేంద్ర దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు....





ఎమ్మిగనూరు ఆగస్టు 28 విభారె న్యూస్..స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ దుకాణ సముదాయంలో భాగంగా ఒక షాపుకు విరాళమిచ్చిన రుద్ర మహర్షి గోత్రం, శ్రీమతి మానా శ్రీలక్ష్మి, రాఘవేంద్ర (గురుస్వామి) ల వీరి కుమారుడు మానా మణికంఠ (శ్రీ లక్ష్మీ దుర్గ ఏజెన్సీస్) వీరు రు.2,50,000/- లు విరాళం అందజేసినందుకు ఆలయ కమిటీ సభ్యులచే ఈ దంపతులకు సన్మానించారు. అనంతరం వారు అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తూ రాఘవేంద్ర గురుస్వామి వారి కుటుంబానికి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామిని వారు ప్రార్ధించారు.

## నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**రూ 41240 నగదు స్వాధీనం. 6, సెల్ ఫోన్లు స్వాధీనం 8 బైకులు సీజ్. పారిపోయిన 5 మంది వ్యక్తులు**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 27 విభారె న్యూస్ :- మండలంలోని ఆలమూరు సమీపంలో పేకాట ఆడుతున్న 4 వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై యువి వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలమూరు గ్రామం వెలపల గల మొక్కజొన్న తోట వద్ద అందర్-బహార్ ఆడుతున్నారని సమాచారం రావడంతో ఇబ్బందితో కలిసి దాడులు నిర్వహించమన్నారు. ఇందులో భాగంగా 4 గురును అరెస్టు చేసి వారి వద్ద 41240/- నగదు ఆరు సెల్ ఫోన్లు మరియు ఎనిమిది బైక్ లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది గమనించి పేకాట ఆడుతున్న నేరస్థలం నుంచి 5 మంది వ్యక్తులు పారిపోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190